క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు

మంత్రి సబితారెడ్డి



చెక్కు అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి

పహాడీషరీఫ్: సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు చేకూరుతుందని మంత్రి సబితారెడ్డి అన్నారు. షాహిన్‌నగర్‌కు చెందిన సలీమాబేగం అనారోగ్యంతో చికిత్స పొందింది. దీంతో కౌన్సిలర్ సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేయించగా మంత్రి సబితారెడ్డి సిఫారసు మేరకు రూ.40 వేలు మంజూరయ్యాయి. శుక్రవారం ఈ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు.

ఇళ్ల మధ్యే మురుగు

ఇబ్బంది పడుతున్న ప్రజలు



ఇళ్ల మధ్య పారుతున్న మురుగు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వాదే ముస్తఫా బస్తీవాసులు సమస్యలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగు రోడ్లపైనే పారుతోంది. దీంతో తీవ్ర దుర్గాసన వెదజల్లుతోంది. దోమమలు వ్యాప్తి చెంది స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సుజాత, శ్రీనివాస్ యాదవ్

హస్తినాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారగోని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి కార్పొరేటర్ సుజాతనాయక్ కాలనీలో మార్నింగ్ వాక్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో నేతలు వేణుగోపాలచారి, అలీముద్దీన్, వినోద్, రఘు, జంగారెడ్డి, సయ్యద్‌పాషా, రాములుగౌడ్, శశి, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

కడ్తాల్: మండల పరిధిలోని రేఖ్యాతండాలో సేవాలాల్ జయంతి సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో తలకొండపల్లి జట్టు విజేతగా నిలిచింది. ఈ మేరకు శుక్రవారం బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తలకొండపల్లి జట్టుకు సర్పంచ్ హరిచంద్‌నాయక్ రూ.40,116 నగదుతో పాటు, షీల్డ్ అందజేయగా, రన్నరప్ జట్టు రేఖ్యాతండాకు కృష్ణనాయక్ రూ.20,116 నగదుతో పాటు, షీల్డ్‌ను జెడ్పీటీసీ దశరథ్‌నాయక్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు హరిచంద్‌నాయక్, సులోచన సాయిలు, ఎంపీటీసీలు మంజుల చంద్రమౌళి, లచ్చిరామ్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, కృష్ణనాయక్, రమేశ్, చెన్నయ్య, జంగయ్య, శక్రు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఫీజు చెల్లింపు

తలకొండపల్లి: పేదింటి విద్యార్థిని చదువుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లికి చెందిన మమత ఫీజులు చెల్లించేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతోంది. దీంతో ఆమె వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో హైదరాబాద్‌లోని జెడ్పీటీసీ వెంకటేశ్‌ను కలుసుకుని ఆర్థిక సహకారం కోరింది. దీంతో ఆయన వెంటనే ఆమె చదువులకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ట్రస్టు నుంచి అందజేస్తానని చెప్పారు. ఈ మేరకు ఆమెకు శుక్రవారం ట్రస్టు సభ్యులు రూ.15వేల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగమ్మ, మైసయ్య, లక్ష్మయ్య, బాబురెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూళ్లలో వేగం

- లక్ష్యం రూ.14.30 కోట్లు
- ఇప్పటివరకు రూ.6.94 కోట్లు వసూలు
- ఐదు బృందాలతో స్పెషల్ డ్రైవ్



మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

మీర్‌పేట: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆస్తిపన్ను వసూళ్లలో అధికార యంత్రాంగం వేగం పెంచారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను కార్పొరేషన్‌లో 19,652 గృహ, వ్యాపార సముదాయాలకుగాను రూ.14.30కోట్లు డిమాండ్ ఉండగా ఇప్పటివరకు రూ.6.94కోట్లు ఆస్తిపన్ను వసూలైందని, ఇంకా రూ.7.36కోట్లు వసూలు చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. మార్చి 31 నాటికి ఆస్తిపన్ను లక్ష్యాన్ని చేరుకునేందుకు ఇప్పటికే అధికారులు సిబ్బందికి దిశా నిర్దేశం చేసి వసూళ్లను వేగవంతం చేశారు. గతేడాది 78 శాతం ఆస్తిపన్ను వసూలైందని, ఈ ఆర్థిక సంవత్సరం వందశాతం వసూళ్లే లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు వెల్లడించారు.

ట్రేడ్ లైసెన్సులపై ప్రత్యేక దృష్టి

నివాస గృహాలతో పాటు కార్పొరేషన్‌లోని వాణిజ్య సముదాయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మీర్‌పేట పరిధిలోని వ్యాపార సముదాయాల యజమానులు స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది అండతో కొన్నేళ్లుగా ట్రేడ్ లైసెన్సులు పొందకుండానే యథేచ్ఛగా వ్యాపారాలు నిర్వహించడంతో కార్పొరేషన్ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండిపడింది. గతంలో మాదిరి కాకుండా ఇక నుంచి వ్యాపార సముదాయాలు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సులు పొందాలని అధికారులు సిబ్బందిని ఐదు బృందాలుగా విభజించి నెల రోజుల పాటు ట్రేడ్ లైసెన్సులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఇందులో 1,240 వ్యాపార సముదాయాలను గుర్తించి నోటీసులు అందజేయగా, 500 షాపుల యజమానులు ట్రేడ్‌లైసెన్సులు పొందారని, మిగతా వారు కూడా త్వరలోనే లైసెన్సులు పొందేలా అవగాహన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

రెడ్ నోటీసులు



ఆస్తి పన్నుకు సంబంధించి పాత బకాయిదారులను గుర్తించి నోటీసులు అందజేస్తున్నాం. వారు స్పందించకుంటే సోమవారం నుంచి రెడ్ నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటాం. ట్రేడ్ లైసెన్సుల విషయంలోనూ కఠినంగా వ్యవహరిస్తున్నాం. ప్రజలంతా సకాలంలో పన్నులు చెల్లించి కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలి.

– సీహెచ్.నాగేశ్వర్, కమిషనర్, మీర్‌పేట కార్పొరేషన్



ధ్వజారోహణ పూజల్లో ఆలయ చైర్మన్ సుధీర్‌గౌడ్, డైరెక్టర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు

శివగంగలో బ్రహ్మోత్సవాలు

- ధ్వజారోహణంతో ప్రారంభం
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ

మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ డైరెక్టర్లు, భక్తుల శివనామ స్మరణ నడుమ వైభవంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం ఆలయంలో భక్తులు శివ పార్వతులు, గంగాదేవికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో గణపతిపూజ, ధ్వజారోహనం పూజలు చేశారు. గ్రామంలోని పుర వీధుల్లలో ఊరేగింపు నిర్వహించి ఆలయం ఎదుట ఉన్న ధ్వజ స్తంభానికి, రాగి, వేప, మేడి వృక్షాలకు పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ సుధీర్‌గౌడ్ ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు కర్రోళ్ల చంద్రయ్య, యాదమ్మ, బాల్‌రాజ్, మహేందర్, రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, ఎంపీటీసీ సభ్యుడు పోతర్ల సుదర్శన్ యాదవ్, ఆలయ మాజీ చైర్మన్లు యాదయ్య, నవీన్, కుమార్, గ్రామస్తులు శివమూర్తి, కె.రాములు, శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, నాగేశ్వర్, అశోక్, వనంపల్లి శ్రవణ్, ప్రభాకర్, ఏకలవ్య, పరమేశ్, శ్రీనివాస్, కృష్ణ, బాలయ్య, వీరబాబు, ప్రకాశ్, మక్కాజీ, ఆలయ ఈఓ మురళీకృష్ణ, ఆలయ పూజారి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి



మాట్లాడుతున్న సర్పంచ్ తదితరులు

కందుకూరు: బాలల హక్కుల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కందుకూరు సర్పంచ్ సురసాని శమంతకమణి తెలిపారు. శుక్రవారం బాలల పరిరిక్షణ మరియు ఆరోగ్య లక్ష్మీ కమిటీతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తల్లులు, గర్భిణులు, బాలలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. బాలబాలికలను కాపాడుకునేలా బాలల పరిరక్షణ కమిటీ కృషి చేయాలని, అందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.సబిత, హ్యూమన్‌రైట్స్ క్లబ్ మరియు పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ అవేకనింగ్(పారా) ఆర్గనైజర్ కొమ్ము తిరుపతి, పంచాయతీ కార్యదర్శి వి.సురేందర్, చిగురు ఎన్జీఓ డైరెక్టర్ కె.స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు ఎస్.కల్పన, ఎన్.స్వాతి, ఎస్.కవిత, ఎస్.ప్రసన్న, నాయకులు జైపాల్‌రెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



సబితారెడ్డిని సన్మానిస్తున్న సర్పంచ్ కళావతి తదితరులు



నందుపల్లి గ్రామస్తులతో జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నందుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి, విఘ్నేశ్వర, పార్వతి, శివలింగ, నంది, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాన ఉత్సవాలకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దాతల సహకారంతో ఆలయాలు నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిని, జెడ్పీచైర్‌పర్సన్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో నందుపల్లి సర్పంచ్ కళావతి, ఉపసర్పంచ్ ఉస్మాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్రె రాజు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కిష్టయ్య, యువ నాయకులు మహేందర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే పంచాయతీల అభివృద్ధి

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్



మాట్లాడుతున్న వీరేందర్‌గౌడ్

కందుకూరు: కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న నిధులతోనే రాష్ట్రంలోని పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ అన్నారు. గురువారం రాత్రి కందుకూరులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అనేగాని అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలను మోసం చేస్తూ సీఎం ఆర్థికంగా ఎదుగుతున్నాడే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. పేదలకు ఇచ్చిన స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని తొలగించి అరెస్టు చేయడం సిగ్గు చేట్టన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్‌ఎస్ నాయకులు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, శక్తి కేంద్రం సహ ఇన్‌చార్జి సత్తయ్య, పార్టీ జిల్లా పంచాయతీరాజ్ సెల్ కన్వీనర్ మల్లారెడ్డి, పార్టీ మండల ప్రధానకార్యదర్శులు అంజిరెడ్డి, మహేందర్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి, మండల కార్యదర్శి రామకృష్ణ, గ్రామ బూత్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, కల్యాణ్‌కార్ హీరాలాల్, రవీందర్, మల్లేశ్, సీనియర్ నాయకులు దేశం సత్తిరెడ్డి, భాస్కర్, గణేశ్, నరసింహ, ఏబీవీపీ నాయకులు శ్రీరాములు, ఢిల్లీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ పనులపై నిర్లక్ష్యం తగదు

కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం: కాలనీలలో సరిపడా పారిశుద్ధ్య కారిర్మికులు, అవసరమైన యంత్రాలు లేక చెత్త ఎక్కడికక్కడా పేరుకుపోతోందని, దుర్వాసన, దోమలతో కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కమలానగర్, భూలక్ష్మీ నగర్, హుడా సాయినగర్, ఆటో సాయినగర్, హైకోర్టుకాలనీలో ఆయన పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. సరిపడా సిబ్బందిని నియమించడంలో, యంత్రాలు సమకూర్చడంలో జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయి శానిటేషన్ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలని ఆయన హెచ్చరించారు.

క్రమబద్ధీకరణ పేరిట వ్యాపారమా?

బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి



మాట్లాడుతున్న రంగారెడ్డి

హయత్‌నగర్: ఇంటి స్థలాలను క్రమబద్ధీకరిస్తామని ఆశ చూపి ప్రభుత్వ భూముల్లో ఇళ్లను నిర్మించుకున్న పేదల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసేందుకు ప్రభుత్వం నోటీసులు ఇస్తోందని... రెగ్యులరైజేషన్ పేరుతో పేదప్రజలతో ప్రభుత్వం వ్యాపారం చేస్తున్నదని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి దుయ్యబట్టారు. ప్రజా గోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బంజారా కాలనీలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 59 జీఓ ప్రకారం ఇంటి స్థలాలను కర్మబద్ధీకరిస్తామని చిన్న చిన్న ఇండ్లలో నివసించే పేదల నుంచి దరఖాస్తులు తీసుకున్న అధికారులు మార్కెట్ రేటు కంటే అధికంగా రుసుము చెల్లించాలంటూ నోటీసులు ఇస్తున్నారన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇస్తానని చెప్పిన ప్రభుత్వం వాటిని ఇవ్వక పోగా ఉచితంగా క్రమబద్ధీకరించాల్సిన ఇంటి స్థలాలపై లక్షలు వసూలు చేయడం సిగ్గు చేటన్నారు. రూ.లక్షలకోట్లు అప్పులు చేసిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటివరకు కొత్తగా రేషన్ కార్డులు గాని పింఛన్లు గానీ ఇవ్వలేదని, ప్రాజెక్టులపేరుతో ప్రజా ధనాన్ని దోచేశారని ఆరోపించారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలి'



ఆర్‌కేపురంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న చల్లా నర్సింహారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, చల్లా నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలో మూడో రోజు రామకృష్ణాపురం డివిజన్‌లోని యాదవ్ నగర్ కాలనీలో ప్రతి ఇంటికీ తిరుగుతూ కరపత్రాలు అందజేస్తూ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు చిగురింత నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బంగారు బాబు, పీసీసీ కార్యదర్శి వంగేటి ప్రభాకర్ రెడ్డి, పార్టీ రామకృష్ణపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చిక్కుళ్ల శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన కళలను కాపాడుకుందాం

తలకొండపల్లి: అంతరించిపోతున్న ప్రాచీన కళలను కాపాడుకుందామని ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ సభ్యుడు వరప్రసాద్‌రెడ్డి అన్నారు. కనుమరుగవుతున్న కళలను కళకారులు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. మండల పరిధిలోని చుక్కాపూర్‌లో యాదవులు భ్రమరాంబ మల్లిఖారున స్టేజీ నాటకాన్ని వేయనున్నారు. ఈ మేరకు యాదవ సంఘం అధ్యక్షుడు కాగుల శేఖర్ ఆధ్వర్యంలో యాదవులు స్టేజి నాటకానికి ఆర్థిక సాయం అందజేయాలని కోరడంతో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని కలిశారు. తక్షణమే స్పందించిన రాఘవేందర్‌రెడ్డి రూ.35,000 ప్రకటించగా వరప్రసాద్‌రెడ్డి శుక్రవారం శేఖర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు శేఖర్, కార్యదర్శి శ్రీశైలం, భిక్షపతి, దశరథం, రమేశ్, ఫౌండేషన్ సభ్యుడు రాఘవేందర్ యాదవ్, నరేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై నిర్లక్ష్య వైఖరి

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్



ఆమనగల్లు జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎస్టీయూ ఎన్నికల ప్రచారం

ఆమనగల్లు: ప్రభుత్వం ఉపాధ్యాయులపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని ఆకుతోటపల్లి జెడ్పీహెచ్‌ఎస్, ఆమనగల్లు బాలుర, బాలిక జెడ్పీహెచ్‌ఎస్‌లు, కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో ఎస్టీయూ అభ్యర్థికి మద్దతుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులంతా భుజంగరావుకు మద్దతుగా ఓటేయాలని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయడంలో, చిత్తశుద్ధితో బదిలీలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుధాకర్, జిల్లా కోశాధికారి బాలనర్సింహులు, మాజీ అధ్యక్షుడు కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, నాయకులు రామలక్ష్మయ్య, శ్రీనివాస్, పరమేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు కేక్‌లు కట్ చేసి సంబురాలు నిర్వహించారు. పాఠశాలలు, అనాథశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో పండ్లు పంపిణీ చేశారు.

– మహేశ్వరం జోన్ బృందం



మీర్‌పేట: జిల్లెలగూడ వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కామేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో 1008 కొబ్బరి కాయలు కొట్టిన బీఆర్‌ఎస్ నాయకులు



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ అనితారెడ్డి



కందుకూరు చౌరస్తాలో..



తుక్కుగూడ: విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన బీఆర్‌ఎస్ నాయకులు



బడంగ్‌పేట: బీఆర్‌ఎస్ కార్యాలయంలో..



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న సలీం



కందుకూరు: బైరాగిగూడలో..

అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యం

ఆమనగల్లు: అంధత్వ రహిత తెలంగాణ ఏర్పాటుకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంటీటీసీ సభ్యుల సంఘం మండల అధ్యక్షుడు దోనాదుల కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన పోలెపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పరిక్షిత్ ఆధ్వర్యంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలరాం, ఉపసర్పంచ్ అంజన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుక్కమ్మ, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, డా.మంజులాదేవి, వైద్యసిబ్బంది తిరుపతిరెడ్డి, నవీన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోండి

తలకొండపల్లి: కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌లు గోపాల్‌నాయక్, చంద్రయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హర్యానాయక్ తండా, చౌదర్‌పల్లిలో వైద్యులు, స్థానికులతో కలిసి కంటి వెలుగు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు భగవాన్‌రెడ్డి, కార్యదర్శి బాలరాజు, ప్రదీప్‌రెడ్డి, డాక్టర్లు సైదమ్మ, కల్పన, మల్లేశ్, హెచ్‌ఏలు రామచంద్రయ్య, మల్లయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, స్కూల్ వైస్ చైర్మన్ మల్లయ్య, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.